Title Ref. No. 1368574

NARAYANA
SPECIALITY HOSPITAL

# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 09 / సంచిక : 04 / నవంబర్ - 2021 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం

### అవాస్తవం కాదు... నిజం

## షుగర్ వ్యాధి... మన అదుపులో ఉంటుంది






**ఆహార నియమాలతో మధుమేహానికి మొదటి చెక్ పెట్టవచ్చునని నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి పొంగూరు రమాదేవి గారు అన్నారు. ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నారాయణ హాస్పిటల్ ఎండోక్రైనాలజిస్ట్ డా॥ టి. సునంద గారి అధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా శ్రీమతి రమాదేవి గారు పాల్గొని, జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు.**



ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి రమాదేవి గారు తదితరులు

ఈ సందర్భంగా రోగులకు ఉచిత బీపి, షుగర్, కొలెస్ట్రాల్ పరీక్షల నిర్వహణ కార్యక్రమం, ఆహార నియమాలు తెలిపే ప్రత్యేక స్టాల్స్, రోగులకు మధుమేహ వ్యాధి పట్ల ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులను ఆమె సందర్శించారు. అనంతరం మధుమేహ వ్యాధిగ్రస్తులకు పండ్లు, సమతుల ఆహారం కలిగిన ఆహారపు కిట్లను అందించారు.

ఈ సందర్భంగా శ్రీమతి రమాదేవి గారు మాట్లాడుతూ ఈ ఆధునిక జీవనశైలిలో చోటు చేసుకున్న మార్పులు, అధిక క్యాలరీలతో కూడిన ఆహారం, ఒత్తిడి, శారీరక వ్యాయామం




ఆహారం పంచుతూ

లేకపోవడం మరియు కోవిడ్ కారణంగా షుగర్ వ్యాధి బాగా తీవ్రతరమైనదని దీనికి అవగాహనతో అడుగేస్తే మధుమేహాన్ని నియంత్రించవచ్చునని, రోగులకు అర్థమయ్యే విధంగా నారాయణ హాస్పిటల్‌లోని ఎండోక్రైనాలజిస్ట్ డా॥ టి.సునంద గారి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ చక్కటి కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొనడం సంతోషాన్నిచ్చిందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు నారాయణ యాజమాన్యం ఎప్పుడూ వైద్యులకు, రోగులకు అండగా ఉంటుందని తెలియజేశారు. తదనంతరం ఎండోక్రైనాలజిస్ట్ డా॥ సునంద గారు మాట్లాడుతూ కరోనాకు ముందు భారతదేశంలో 7.7 కోట్లమంది షుగర్ వ్యాధితో బాధపడుతుంటే ఇప్పుడది కరోనా తరువాత మరింత పెరిగిందని, మరింత ముఖ్యంగా వయస్సుతో నిమిత్తం లేకుండా షుగర్ వ్యాధి ప్రబలిందని, లాక్‌డౌన్ కారణంగా సరైన వ్యాయామం లేక ఇంట్లోనే రకరకాల వంటనూనెలతో అనేక రకాల జంక్‌ఫుడ్స్ ఇంట్లోనే తయారు చేసుకుని తినడం డయాబెటిస్ తీవ్రతకు ఒక కారణం. 30 ఏళ్ళు పైబడిన వారందరూ క్రమం తప్పకుండా ప్రతి ఏడాదీ డయాబెటిస్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. డయాబెటిక్ నియంత్రణ వల్ల శరీరంలోని ఇతర ప్రధాన అవయవాలు దెబ్బతినకుండా సరైన వైద్య సలహా, సంప్రదింపులతో మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చని అన్నారు. చాలా మంది మధుమేహ రోగులలో మాత్రలు, ఇన్సులిన్‌లే మధుమేహానికి చికిత్స అని భావిస్తుంటారు. ఇది పూర్తిగా అపోహ. మధుమేహాన్ని అదుపులో ఉంచేందుకు మొదటిది వ్యాయామం, రెండవది ఆహార నియమాలతో కూడిన మితాహారం, మూడొవది మందులతో కూడిన చికిత్సలు. నారాయణ హాస్పిటల్‌లోని ఎండోక్రైనాలజి విభాగం మధుమేహ రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు ఎప్పుడూ ముందుంటుందని అందుకు నారాయణ హాస్పిటల్ యాజమాన్యం పరిపాలన విభాగం మాకు సహకారం అందిస్తుందని డా॥ సునంద తెలిపారు.

ఈ కార్యక్రమంలో నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥వి.వి శేషమ్మ, నారాయణ మెడికల్ కళాశాల డీన్ డా॥ ఎస్.పి రావ్, నారాయణ నర్సింగ్ కళాశాల డీన్ డా॥ ఎస్. ఇందిర, నారాయణ హాస్పిటల్ అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్‌లు డా॥ జితేంద్ర, డా॥ సుప్రజ, డా॥ ప్రతిమ, మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డా॥ ప్రభాకర్, ఆపరేషన్స్ హెడ్ రామారావు, ఏజీఎం భాస్కర్ రెడ్డి, నారాయణ హస్పిటల్ సూపర్ స్పెషలిస్టులు, స్పెషలిస్టులు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

❋ ❋ ❋




## డెంగ్యూ జ్వరాన్ని ఎదుర్కోండి ఇలా



డా॥ తోట్లపల్లి షేక్ మహమ్మద్ ముస్తాఫా
సీనియర్ రెసిడెంట్
జనరల్ మెడిసిన్ విభాగం
నారాయణ హాస్పిటల్

**విషజ్వరాలు అంటే....వైరల్ జ్వరాలు, ఈ విషజ్వరాలలో ఒక రకము డెంగూ జ్వరం. ఈ వ్యాధి కారక క్రిమి ఆర్బోవైరస్ జాతికి చెందినది. ఈ వైరస్ అతి సూక్ష్మమైనది. కంటికి కనిపించదు. ఈ వైరస్ ఏయిడిస్ ఈజిప్ట్ జాతి దోమద్వారా రోగగ్రస్తుల నుండి ఆరోగ్య వంతులకు సంక్రమించును. ఈ దోమను టైగర్ దోమ అని కూడా అంటారు. ఈ దోమలు సాధారణంగా పగటి పూటనే కుట్టును. ఈ దోమలు కుట్టిన తార్వత 5 నుండి 8 రోజులలో వ్యాధి లక్షణాలు కన్పించును.**

డెంగూ అనే డెన్, గీ అని నాలుగు రకాల వైరస్లు డెన్-1, డెన్-2, డెన్-3, డెన్-4 అనేవి వైరస్లు. డెంగూ సాధారణంగా రెండు రకాలుగా ఉంటుంది. 1. సాధారణ రకము 2. డెంగూ హెమరేజిక్ ఫీవర్ (ప్రమాదమైనది)

● **డెంగూ వ్యాధి లక్షణాలు :** ఉన్నట్టుండి జ్వరం ఉధృతంగా వచ్చుట, తలనొప్పి తీవ్రత, ఎక్కువగా నొసటిపై తలనొప్పి, కంటి లోపల నొప్పి వచ్చి కంటి కదలికలను తగ్గించుట, కన్ను కదిలినపుడు నొప్పి ఎక్కువ అగుట, కండరాలు, కీళ్లనొప్పి, నోరు ఎండిపోవుట, ఎక్కువగా దాహముండును. ఈ లక్షణాలు కలిగి ఉన్నచో వెంటనే మీ సమీపములో గల హాస్పిటల్ నందు సంప్రదించి వ్యాధి నివారణ కొరకు చికిత్స పొందగలరు. ఈ వ్యాధికి ప్రత్యేకమైన చికిత్స అంటూ ఏదీ లేదు. కావున ప్రజలు వెంటనే స్పందించి జ్వరం తీవ్రతను గురించి పై తెలిపిన లక్షణాల నివారణ కొరకు వెంటనే తగిన చికిత్స పొందగలరు.

● **వ్యాధి వ్యాపించే విధానము :** ఈ వ్యాధి ఒక రకమైన ఆర్బోవైరస్ వలన సంక్రమిస్తుంది, ఈ వ్యాధి ఒకరి నుండి మరొకరికి ఏడిస్ ఈజిప్ట్ అనే దోమ కాటు వలన వ్యాప్తి జరుగును. ఈ దోమలు పగలే కుట్టును, ఈ రకమైన దోమలు మన ఇంటి పరిసరాలలో నీరు నిలుచుటకు అవకాశం ఉండి, ఆ నీరు కనీసము వారం రోజులు నిల్వ ఉన్నచో ఈ దోమలు వృద్ధి చెందును, ఈ దోమలు గుడ్లు పెట్టి పెరుగుటకు ఈ వస్తువులు/పరిసరాలు (ఎయిర్ కూలర్స్, రిఫ్రిజరేటర్లో గల డ్రిప్ ఫ్యాన్, పూలకుండీల క్రింద గల సాసర్లు, బయట పెట్టిన టైర్లు, మూతలు పెట్టని నీరు నిల్వ చేసే తొట్టిలు, కుండీలు, ఫౌంటెన్స్, ఖాళీ డ్రమ్ములు, సన్ షేడ్స్ పై నిల్చిన వాన నీరు, బిల్డింగ్‌ల

తరువాయి 2వ పేజీలో...

2వ పేజీలో... న్యూరో శస్త్రచికిత్స... ఇమ్యూనిటీ రక్ష
3వ పేజీలో... ఊపిరితిత్తులకు పొగచిచ్చు
4వ పేజీలో... ఊపిరి సలపని దగ్గు.. మంసాహారం ఎక్కువైతే
5వ పేజీలో... పురిటిపిల్లల ప్రత్యేక సేవలు ప్రశ్నా - సమాధానం
6వ పేజీలో... సంక్షిప్త సమాచారం

**మొదటి పేజీ తరువాయి**

పైన నిల్చిన వాన నీరు, ఇతర పనికిరాని, పగిలిపోయిన వస్తువులు, ఇంటిలో గల చీకటి ప్రదేశాలలో మరియు వాడకుండా వదిలి వేసిన పచ్చడి రోళ్లు, ఫ్లవర్ వాజ్, కొబ్బరి చిప్పలు, పగిలిన సీసాలు, పగిలిపోయిన కప్పులు, చెట్టు తొర్రలు మొదలైన ప్రదేశాలలో ఈ దోమ నివసించుచుండును.

## డెంగీ జ్వరం - రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు

● **దోమల నివాసాలను తొలగించుట :** నీరు నిల్వను, పనికిరాని కూలర్లను, టైర్లు, పాత్రలు, డ్రమ్ములు, పూలకుండీలు ఇతరత్రా కనీస అవసరాలకు ఉంచుకుని పనికిరాని వాటిని తీసివేయవలెను, ఇండ్లలోని మరియు వెలుపల నీటి నిల్వలను పారబోయవలెను, నీటి ట్యాంకునకు మూతలు ఉంచవలెను, నీటి నిల్వలు గల వాటిని వారానికి ఒకసారి ఖాళీ చేయించుచూ వారంలో ఒక రోజు డ్రైడే విధానము తప్పక పాటించుచూ రావలెను, అధేవిధముగా జనావాసములందు సంఘీభావముతో పై కార్యక్రమములను పాటింపచేయాలి.

● **చికిత్స :** స్వంత చికిత్స చేయకూడదు, ఆస్ప్రిన్, బ్రూఫిన్, కాంబిఫ్లామ్ మరియు అనాలజిన్ వంటి మాత్రలు డాక్టరు సలహా లేకుండా తీసుకోకూడదు, ముఖ్యంగా డెంగీ వస్తే రక్తంలో ప్లేట్‌లెట్‌లు తగ్గుతాయని భయపడుతూ ఎంతోమంది రక్తనిధుల కోసం పరుగులు తీస్తున్నారు. ఈ ప్లేట్‌లెట్‌ల గురించి అవగాహన పెంచుకోవడం అవసరం

మన రక్తంలో తెల్లరక్తకణాలు, ఎర్రరక్తకణాలతోపాటు ప్లేట్‌లెట్‌లు కూడా ఉంటాయి, ఇవి రక్తస్రావం జరగకుండా రక్తం గడ్డకట్టుటలో ప్రముఖపాత్ర పోషిస్తాయి. సాధారణంగా మన రక్తంలో ఈ ప్లేట్‌లెట్‌లు 1.5 లక్షల నుంచి 4.5 లక్షల వరకూ ఉంటాయి. వీటి సంఖ్య బాగా పడిపోతే రక్తస్రావం కావటానికి దారితీస్తుంది.

● **రక్తస్రావమయ్యే సూచనలు :** చర్మం మీద చిన్నచిన్న చుక్కల్లాంటి రక్తపు మచ్చలు (గుండు సూది సైజులో) ఉన్నట్టు కనబడడం, చిన్నపాటి దెబ్బకు కూడా ఆ ప్రాంతం కమిలిపోవటం, ఏదైనా గీరుకున్నపుడు చాలాసేపు రక్తస్రావం జరగటం ఈ లక్షణాలు కనబడితే మాత్రం అశ్రద్ధ చెయ్యకూడదు.

## ఇరవైఏళ్లుగా భరించాను.. మూర్ఛను జయించాను.. ఇప్పుడు బ్రహ్మాండంగా ఉన్నాను



### ఇరవైఏళ్లుగా ఉన్న మూర్ఛవ్యాధికి నారాయణ హాస్పిటల్‌లో విజయవంతంగా శస్త్రచికిత్స

- **మూర్ఛవ్యాధిని కొందరిలో శస్త్రచికిత్స ద్వారా నయం చేయవచ్చు**
- **దేశంలోనే అతి కొద్ది హాస్పిటల్స్‌లో జరిగే ఎపిలెప్సీ సర్జరీలను ఇక్కడ విజయవంతంగా చేస్తున్నాం.**
- **రెండు సంవత్సరములలో 30 వరకు ఎపిలెప్సీ సర్జరీలను విజయవంతం చేశాం.**

నెల్లూరుజిల్లా జెండాదిబ్బ ప్రాంతానికి చెందిన చిరంజీవి(41) గత 20 సంవత్సరములుగా మూర్ఛవ్యాధితో బాధపడుతూ, ఎన్ని మందులు వాడినా ప్రయోజనం లేక వ్యాధి తీవ్రమై నెలకు నాలుగు నుంచి ఐదు సార్లు ఫిట్స్ వస్తూ, ఇబ్బంది పడుతూ నారాయణ హాస్పిటల్‌లోని న్యూరాలజిస్ట్ డా॥ సంపత్ కుమార్ గారిని సంప్రదించారు. డాక్టరు గారు అతనికి EEG, MRI, PET మొదలగు పరీక్షలు నిర్వహించి, Mesial Temporal Sclerosis ఉన్నట్లు నిర్ధారించి శస్త్రచికిత్స ద్వారా మూర్ఛవ్యాధిని నయం చేయవచ్చునని నారాయణ హాస్పిటల్ లోని సీనియర్ న్యూరోసర్జన్ డా॥ సాయికిరణ్ వద్దకు పంపించారు. డా॥ సాయికిరణ్ గారు Anterior Temporal Lobectomy and Amygdalo Hippocampectomy అనే క్లిష్టమైన శస్త్రచికిత్సను ఇంట్రాఆపరేటివ్ ఎలక్ట్రోకార్టికోగ్రఫీ, న్యూరోనావిగేషన్ సహాయంతో విజయవంతంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా డా॥ సంపత్‌కుమార్ మాట్లాడుతూ మూర్ఛవ్యాధితో బాధపడుతున్న వారిలో చాలామందికి శస్త్రచికిత్స (ఎపిలెప్సి సర్జరీ) ద్వారా నయం చేయవచ్చునని, ఎపిలెప్సి సర్జరీ ద్వారా మూర్ఛ వ్యాధిగ్రస్తులలో ఎవరికి ఉపయోగం ఉంటుందో నిర్ధారించడానికి 3 Tesla MRI, Video EEG వంటి పరీక్షలు చాలా కీలకమని నారాయణ హాస్పిటల్‌లో ఇటువంటి కీలకమైన పరీక్షలు చేసే సదుపాయం ఉన్నందున గత 2 సంవత్సరములలో 30 వరకు ఎపిలెప్సి సర్జరీలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు.

డా॥ సాయికిరణ్ గారు మాట్లాడుతూ క్లిష్టమైన ఎపిలెప్సి సర్జరీకి అవసరమైన ఇంట్రాఆపరేటివ్ న్యూరోఫిజిలాజికల్ మానిటర్, క్యూసా, న్యూరోనావిగేషన్ వంటి అత్యాధునిక వైద్య పరికరాలు మరియు నిష్ణాతులైన న్యూరో అనస్థటిస్ట్‌లు నారాయణ హాస్పిటల్‌లో ఉన్నందున దేశంలోనే అతి కొద్ది హాస్పిటల్స్‌లో జరిగే ఈ ఎపిలెప్సి సర్జరీలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ వి.వి. శేషమ్మ, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ పి. ప్రతిమ గార్లు మాట్లాడుతూ ఎంతో ఖర్చుతో కూడుకున్న ఈ ఎపిలెప్సి సర్జరీలను డా॥వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా చేయడం జరిగిందని, నెల్లూరు, పరిసర జిల్లాల ప్రజలకు ఈ ఎపిలెప్సి సర్జరీ వంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలు అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో అవసరమైన అధునాతన వైద్య పరికరాలు మరియు అనుభవజ్ఞులైన డాక్టర్ల బృందంను, న్యూరాలజి, న్యూరోసర్జరీ విభాగాలలో అందుబాటులో ఉంచామని, ఈ సదవకాశమును మూర్ఛవ్యాధితో బాధపడుతున్నవారు ఉపయోగించుకోవాలని తెలిపారు.

**"వరల్డ్ ఇమ్యునైజేషన్ డే" సందర్భంగా**

## దేహానికి కావాలి "ఇమ్యూనిటీ" రక్ష






**డా॥ కేధర్‌నాథ్ రెడ్డి**
**అసిస్టెంట్ ప్రొఫెసర్**
**నారాయణ హాస్పిటల్**

వ్యాధినిరోధకశక్తి (ఇమ్యునిటీ) పెంపొందించడాన్ని ఇమ్యునైజేషన్ అంటారు. అంటు వ్యాధులు రాకుండా తట్టుకునే శక్తిని 'వ్యాధి నిరోధకత లేదా ఇమ్యునిటీ' అంటారు. వ్యాధినిరోధకశక్తి సహజంగా లేదా కృత్రిమంగా కలుగుతుంది. కృత్రిమ పద్ధతిలో వ్యాక్సిన్ల ద్వారా వివిధ వ్యాధులకు రోగనిరోధకశక్తిని పెంపొందిస్తారు. ఇమ్యునిటీ గురించిన అధ్యయనాన్ని "ఇమ్యునాలజి" అంటారు.

అసలు ఈ ఇమ్యునైజేషన్ అవసరమా....? : అవసరమైతే ఎందుకు... అనే విషయం తెలుసుకోవాలి. ఇది పిల్లలున్న ప్రతి తల్లిదండ్రులకు తప్పని సరి. ఇమ్యున్ అనేది ఒక గ్రీకు పదం. రక్షించేది అని అర్థం. జనం ప్రాణాలను రక్షించేందుకు కొన్ని ఏజెన్సీలను నియమించారు. వీరి ద్వారా జరిగే ఈ ప్రక్రియను ఇమ్యునైజేషన్ అంటారు. ఇది రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి యాక్టివ్ ఇమ్యునైజేషన్. రెండోది పాసివ్ ఇమ్యునైజేషన్. యాక్టివ్ ఇమ్యునైజేషన్ దీర్ఘకాలిక రక్షణ ఇవ్వగలిగితే, పాసివ్ ఇమ్యునైజేషన్ స్వల్పకాలిక రక్షణ కల్పిస్తుంది.

సంక్రమణ, ప్రేరేపిత వ్యాధులు, కారకాలను ఇమ్యునైజేషన్ గుర్తిస్తుంది. తరువాత శరీరానికి రక్షకవలయంగా పనిచేస్తుంది. తిరిగి అలాంటి వ్యాధులు శరీరానికి సోకకుండా నిరోధిస్తుంది. పిల్లల్లో వ్యాధినిరోధకశక్తి పెంచుకోవడానికి పిల్లలకు వ్యాక్సిన్ ఇప్పించాల్సిందే. వివిధ వ్యాధుల నివారణ, నియంత్రణ కోసం పిల్లలకు ఇమ్యునైజేషన్‌ను నిర్ణయించారు. కొన్ని వ్యాధులు కొంత వయస్సు దాటిన తరువాతనో, కొంత వయస్సు ముందరో వచ్చే అవకాశం ఉంది. శాస్త్రవేత్తలు అందుకు అనుగుణంగానే ఇమ్యునైజేషన్‌ను నిర్ధారించారు. దీని ప్రకారం పుట్టినప్పటి నుంచి 16 యేళ్ల వయస్సు వరకూ కూడా ఇమ్యునైజేషన్ ఉంటుంది.

**IMMUNIZATION SCHEDULE**

| | NIP | IAP Schedule (Optional Vaccines) |
|---|---|---|
| At Birth | OPV-0/BCG/Hep-B1 | |
| 6 Weeks | OPV-1/IPV-1/Pentavac1 | Pneumococcal ConjaguteVaccine PCV1 Rotavirus1 |
| 10 Weeks | OPV-2/Pentavac2/Rotavirus2 | PCV2 |
| 14 Weeks | OPV-3/IPV2/Pentavac3 | PCV3 Rotavirus3 |
| 6 months | | Influenja Vaccine Flu Vaccine 1st dose |
| 7 months | | Flu Vaccine 2nd dose |
| 9 months | MR 1st Dose/JE 1st dose Syp. Vit-A 1st dose | MMR 1st Dose |
| 1 Year | | Hepatitis-A Vaccine |

| | NIP | IAP Schedule (Optional Vaccines) |
|---|---|---|
| | | 1st dose. Booster dose aft. 6m |
| 15 months | MR 2nd dose/JE 2nd dose | MMR 2nd dose Vericella 1st dose Booster aft. 3 months PCV Booster |
| 18 months | DPT Booster Syp. Vit-A 2nd dose | Quadravox DTwP/DTaP-B1 Hib-B1 |
| 4 to 6 Years | DTwP/DTaP-B2 | |
| 10 to 12 Years | | TDaP HPV - 2 doses at 6month/interval between 9-14 years |

## చిన్నపిల్లల్లో 'చెవి' సంబంధిత వ్యాధుల - అవగాహన



**డా॥ వి. కృష్ణచైతన్య**
**ప్రొఫెసర్**
**చెవి,ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగం**
**నారాయణ హాస్పిటల్**

చిన్నపిల్లల్లో చెవి సంబంధ వ్యాధులు ప్రధానంగా మధ్య చెవిలో ఇన్ఫెక్షన్ కారణంగా వస్తాయి. అవి అక్యూట్ కాటరల్ ఇన్‌ఫ్లమేషన్, క్రానిక్ కాటరల్ ఇన్‌ఫ్లమేషన్, అక్యూట్ సప్పురేటివ్ ఒటైటిస్ మీడియా, క్రానిక్ సప్పురేటివ్ ఒటైటిస్ మీడియా. చెవి ఇన్ఫెక్షన్లు జలుబు చేయడం వలన, మధ్య చెవిలో నీరు ఉండిపోవడం వలన (స్నానం సరిగా చేయనపుడు), చల్ల గాలిలో చిన్నపిల్లలను పడుకోబెట్టడం వలన వస్తాయి. కొన్నిసార్లు



టాన్సిల్స్ ఇన్ఫెక్షన్ల వలన, పంటి నొప్పి వలన కూడా చెవి పోటు రావచ్చు.


**లక్షణాలు :** చెవి నొప్పి రాత్రిపూట ఎక్కువగా వస్తుంది. పాలు తాగలేరు, ఎక్కువగా ఏడుస్తారు, చెవిలోపల ఎర్రబడి ముట్టుకుంటే నొప్పి ఉంటుంది. చాలాసార్లు నొప్పి ఎక్కడ ఉందో తెలుసుకోవడం కష్టంగా ఉంటుంది, కొన్నిసార్లు జ్వరం కూడా ఉంటుంది. మీజల్స్, డిప్తీరియా వ్యాధులతోపాటు చెవి బాధలు రావచ్చు. మెడ దగ్గర సర్వైకల్ గ్రంధులు పెద్దవవుతాయి. తలనొప్పి, గొంతునొప్పి ఉండవచ్చు. అక్యూట్ కేసుల్లో తరువాత చెవి నుండి చీము కారవచ్చును. సరైన సమయంలో తగిన చికిత్స చేస్తే ఒటైటిస్ మీడియాను పూర్తిగా నయంచేయవచ్చు.

*తరువాయి భాగం 4వ పేజీలో...*



# వరల్డ్ సీవోపీడి డే సందర్భంగా...

# ఊపిరితిత్తులకు పొగచిచ్చు




**జీవనశైలి మార్పుతో ఎంతో లాభం...**

**తినే ఆహారం, తాగే నీరే కాదు. పీల్చే గాలి కూడా పరిశుభ్రంగా ఉండాలి. లేకపోతే ఊపిరితిత్తులు దెబ్బతినొచ్చు. ఇది క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీవోపీడి). ఆస్తమా, అలర్జీ, బ్రాంకైటిస్ వంటి రకరకాల వ్యాధులకు దారితీయొచ్చు. అయితే తగు జాగ్రత్తలు, జీవనశైలి మార్పులతో ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.**



డా॥ కె. కళ్యాణి
పల్మనాలజిస్ట్
శ్వాసకోశ వ్యాధుల చికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్

సీవోపీడి (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్) ఏదో ఒక రోజులోనో, హఠాత్తుగానో వచ్చే వ్యాధి కాదు. కొన్ని ఏళ్లపాటు చాపకింద నీరులా వ్యాధి కొనసాగుతూ ఒక స్థాయికి వచ్చేసరికి మనిషిని కుంగదీస్తుంది. అప్పుడు చేయడానికి ఏమీ ఉండదు అని కూడా ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ఇవ్వాళ సిగరెట్ తాగగానే దాని ఫలితం కనిపించదు. మెల్లగా దాని దుష్ప్రభావం తాలూకు మార్పులు శరీరంలో ప్రారంభమౌతాయి. ఎన్నో ఏళ్లకు గానీ వ్యాధి బయటపడదు. ఈలోగా లక్షణాలు అంత ప్రమాదకరంగా కూడా ఉండవు. దగ్గు వస్తుంది. కళ్ళె? (Expectoration) పడుతుంది. మళ్లీ కొన్నాళ్లకు పరిస్థితి మామూలుగా ఉంటుంది. మళ్లీ దగ్గు, కళ్లే (Expectoration) పడతాయి. ఇలా వ్యాధి ముదిరిపోతూ చివరకు ఊపిరితిత్తులు పనితీరు సామర్థ్యం పూర్తిగా క్షీణిస్తుంది.

**సీవోపీడిని ఒకప్పుడు రెండు వ్యాధులుగా పరిగణించే వారు. ఒకటి క్రానిక్ బ్రాంకైటిస్, రెండోది ఎంఫిసిమా. ఇపుడు రెండు వ్యాధుల్ని కలిపి సీవోపీడి గా వ్యవహరించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది. క్రానిక్ బ్రాంకైటిస్ లో కళ్ళె ఎక్కువగా పడుతుంది. అదే ఎంఫిసిమాలో అయితే ఆయాసం ఎక్కువగా ఉంటుంది. రెండింటికీ కారణం ధూమపానమే! సిగరెట్ తాగినా, చుట్ట తాగినా, బీడీలు తాగినా ఇవన్నీ సీవోపీడి వ్యాధిని కలిగించేవే. ఈ వ్యాధి కేవలం పురుషుల్లోనే కాకుండా స్త్రీలలోనూ కనిపిస్తుంది. అయితే మన రాష్ట్రంలో ఈ వ్యాధి స్త్రీలలో వచ్చే అవకాశం చాలా తక్కువగా ఉంది. అయితే పంజాబ్, కాశ్మీర్ వంటి చలి ప్రదేశాల్లో స్త్రీలలో కూడా ఈ సీవోపీడి వ్యాధి ఎక్కువగా కనిపిస్తుంది. ఆస్తమా కూడా ఊపిరితిత్తుల వ్యాధే కానీ, సామాన్యంగా ఏదో ఒక సీజన్‌లో వస్తుంది. పోతుంది. కానీ సీవోపీడి అలా కాదు. వచ్చిందంటే పోదు. పైగా క్రమేపీ ముదురుతుంది. సీవోపీడి వల్ల ఆయాసమే కదా అనుకోవడానికి వీలులేదు. కనీసం మూత్రవిసర్జనకు లేచి నాలుగు అడుగులు వేయలేని దుస్థితి వచ్చేస్తుంది. తరచూ జ్వరం, దగ్గు, కళ్ళె సమస్యలు ఉంటాయి.**

**వస్తుంటాయి, పోతుంటాయి !**

**కొందరు బరువు తగ్గుతారు. ఎంత తిన్నా బరువు తగ్గుతుంటారు. ఎందుకంటే ఊపిరితిత్తులు గాలి తీసుకోవడానికి ఎంతో శక్తి అవసరం. తినే తిండి కేవలం ఊపిరి తీసుకోవడానికే సరిపోతుందంటే నమ్మలేం కానీ నిజంగా జరిగేది అంతే ! కుటుంబ పరంగా, వారసత్వంగా ఒకవేళ ఆస్తమా అనువంశికంగా వస్తుంటే ఉన్న సీవోపీడికి అది తోడవుతుంది.**

## వ్యాధి లక్షణాలు

ఊపిరితీసుకోవడం కష్టమవుతుంది. రోజూవారి పనులు చేసుకోవడం తగ్గిపోతాయి. వ్యాధి ముదిరే కొద్దీ కదలికలు తగ్గిపోతూ వస్తాయి. కాస్త వంగున్నా ఊపిరాడదు. కాస్త జలుబు చేసినా ఊపిరితీయడం కష్టమవుతుంది. ఎడతెగని దగ్గు ఉంటుంది. ఆకలి ఉండదు, బరువు తగ్గుతారు. కళ్లు తిరుగుతాయి. స్పైరోమీటర్ అన్న పరికరం సహాయం ద్వారా రోగికి కొన్ని శ్వాస పరీక్షలు చేయవలసి ఉంటుంది. సీవోపీడి తక్కువైనదా (Mild) ఓ మోస్తరు దా (Moderate) లేదా విపరీతమైనదా (Severe) అనేది కనుగొనేందుకు ఈ పరీక్షలు ఉపయోగపడతాయి.

## తక్కువ సీవోపీడి లక్షణాలు :

ఎక్కువగా దగ్గుతూ ఉండవచ్చు. ఒక్కోసారి దగ్గులో శ్లేష్మం కూడా రావచ్చు. కాస్త గట్టిగా పనిచేస్తే, లేదా త్వరగా నడిస్తే తగ్గినట్లు అనిపించవచ్చు.

## మోస్తరు సీవోపీడి లక్షణాలు

శారీరకమైన పని లేదా ఇంటి పనులు చేస్తున్నపుడు మీకు కష్టం అనిపిస్తుండవచ్చు. మిగతా వారి కంటే ఈ పనులు కాస్త మెల్లగా చేయవలసి రావచ్చు. జలుబు, ఛాతి ఇన్‌ఫెక్షన్ల నుండి కోలుకోవడానికి చాలా వారాలు పట్టవచ్చు.

## విపరీతమైన సీవోపీడి లక్షణాలు

మీరు మెట్లు ఎక్కలేరు, ఓ గదిలో ఈ మూల నుంచి ఆ మూలకు సరిగా నడవలేరు. కొద్దిపాటి పనికే అలసిపోతుంటారు.

## కారణాలు



ఈ వ్యాధి ఎక్కువగా పొగత్రాగే వారిలో కనిపిస్తుంది. స్త్రీలతో పోలిస్తే పురుషులలో ఈ వ్యాధి ఎక్కువ. ఏళ్ల తరబడి ధూమపానం చేసే వారిలో ఈ వ్యాధి వచ్చే అవకాశాలు చాలా ఎక్కువ. పరోక్ష ధూమపానం వల్ల క్రానిక్ బ్రాంకైటిస్ లక్షణాలు కనిపిస్తాయి. వాతావరణ కాలుష్యం వలన కూడా ఈ సీవోపీడి వస్తుంది. కొన్ని వృత్తుల వల్ల కూడా సీవోపీడి వ్యాధి రావొచ్చు. వడ్రంగి, మైనింగ్‌లలో పనిచేసే వారు కూడా ఈ వ్యాధి బారిన పడుతుంటారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని కట్టెల పొయ్యిలు వాడే స్త్రీలు నిరంతరం పొగలో ఉండడం వలన ఈ వ్యాధి రావొచ్చు. వాహనాలు విడుదల చేసే కాలుష్య కారకాలను పీల్చే వారికి కూడా రిస్కు ఉంటుంది. అలాగే వంశపారంపర్యంగా కూడా ఈ సీవోపీడి రావచ్చు. 'ఏఏఎఫ్' ఆల్ఫా ప్రోటీన్ లోపం వల్ల వ్యాధి అనువంశికంగా వస్తుంది. కాకపోతే ఇది అరుదు. అలాగే హెచ్‌ఐవి వ్యాధి ఉన్న వారు కూడా ఈ వ్యాధికి లోనవుతారు.

## డాక్టరు దగ్గరకి ఎప్పుడు వెళ్లాలి?

చిన్నపాటి వ్యాయామాలకే శ్వాస కష్టంగా ఉంటే, ఎంతకీ మానని దగ్గు, కాస్త రంగుగా ఉన్న కళ్ళె పడుతున్నపుడు, ఈ లక్షణాలున్న అందరికీ ఎంఫిసిమా ఉందని కాదు. ఇవన్నీ ఉంటే ఊపిరితిత్తుల పనితీరు సరిగా లేదని భావించొచ్చు. ఎంఫిసిమా ఉన్నది లేనిదీ డాక్టర్లు మాత్రమే నిర్ధారిస్తారు. పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ (PFT) ద్వారా ఊపిరితిత్తులు ఎలా పనిచేస్తున్నదీ తెలుసుకోవచ్చు. ఇప్పటి వరకూ ధూమపానం చేసిన వారు, చేస్తున్నవారు కూడా ఒకసారి "PFT" చేయించుకుంటే ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉన్నదీ లేనిదీ తెలుస్తుంది. అలాగే కళ్ళె పరీక్ష, ఎక్స్‌రేలు కూడా వ్యాధి నిర్ధారణకు తోడ్పడతాయి. సీటీ స్కాన్ చేయించుకుంటే బుల్లాలను (ధూమపానం చేయడం వలన ఊపిరితిత్తుల్లో పాడయిపోయిన చిన్నచిన్న వాయుకోశాలు కలిసిపోయి పెద్ద తిత్తిలా మారతాయి. ఇలా పాడైపోయిన ఈ తిత్తి శ్వాస ప్రక్రియను నిర్వహించలేదు. దీన్నే బుల్లా అని వ్యవహరిస్తారు) గుర్తించే వీలుంది.

## ఆపరేషన్ అవసరమా ?

సీవోపీడి వ్యాధి బాగా ముదిరి శ్వాసతీసుకోవడం మరీ కష్టంగా ఉన్నపుడు ఆపరేషన్ చేయాల్సి రావచ్చు. దీన్ని లంగ్ రిడక్షన్ సర్జరీ అంటారు. అంటే ఊపిరితిత్తుల్లోపల ఉన్న బుల్లాలను తొలగిస్తారు.

## సమస్యకు చికిత్స

తక్షణ చికిత్స పొగమానేయడం, లేదంటే వ్యాధి ముదిరిపోతుంది. ఇన్‌హేలర్ ద్వారా మందులు వాడడం ప్రారంభిస్తే ఊపిరితిత్తుల్లోని శ్వాసనాళాలు కొద్దిగా వదులుగా మారి శ్వాస కాస్త తేలిగ్గా అందుతుంది. చాలాసార్లు ప్రాణవాయువు అందించాల్సి వస్తుంది. డాక్టర్ సూచన మేరకు మందులు క్రమం తప్పకుండా ఖచ్చితంగా తీసుకోవాలి. సీవోపీడి తీవ్రతను తెలుసుకోవడానికి వైద్య పరీక్షలు చేయించుకోవాలి, ప్రతి మందు పేరు, తీసుకోవాల్సిన మోతాదు, ఎప్పుడు తీసుకోవాలి అనేవి రాసి ఉంచుకోవాలి. వాయు నాళాలను వెడల్పు చేసే మందులను 'బ్రోంకోడైలేటర్స్' అంటారు. మీ ఊపిరితిత్తులలో గల వాయు నాళాల చుట్టూ ఉన్న కండరాలను గట్టిపరిచే చర్యను అవరోధించి, ఇంకా వెనక్కి మరలించేందుకు ఈ మందులు పనిచేస్తాయి. అలాగే ఉపశమనం కలిగి మరింత సరళంగా శ్వాస తీసుకునేందుకు తోడ్పడతాయి. శీతాకాలంలో మరింత జాగ్రత్తగా ఉంటే ఈ వ్యాధి నుంచి ఉపశమనం పొందవచ్చు. యాంటి బయాటిక్స్ డాక్టర్ సలహా మేరకు వాడాలి.

# మన శ్వాస ఎలా జరుగుతుంది ?....

**మనం మామూలుగా గాలిని ముక్కు ద్వారా పీల్చుకుంటాం. శ్వాసతోనే మనం జీవిస్తాం. వాతావరణంలో తక్కువ తేమతో ఉండే చలిగాలి సరాసరి శ్వాసనాళాలోకి వెళ్లకుండా ముక్కు ద్వారా వెచ్చగా అయి నీటి అవిరిని కూడా కలుపుకొని శ్వాసనాళాల్లోకి వెళ్తుంది. ముక్కు నుంచి నేసోఫారింక్స్, లారింక్స్ ఆ తరువాత ట్రేకియాలోకి వెళ్తుంది. ట్రేకియా చివరి భాగంలో శ్వాసనాళం రెండుగా చీలి ఉంటుంది. వీటిని బ్రాంకై అంటారు. ఇవి విడివిడిగా ఒక్కొక్క ఊపిరితిత్తులోకి వెళ్తాయి. క్రమంగా ఈ నాళం రెండుగా చీలుతూ ఊపిరితిత్తులను ఆక్రమిస్తాయి. రెండు మి.మీ ల కంటే సన్నగా ఉండే శ్వాసనాళాలను స్మాల్ ఎయిర్‌వేస్ అంటారు. ఊపిరితిత్తులలో ఈ శ్వాసనాళాల చివరి భాగాలు టెర్మినల్ బ్రాంకియోల్, రెస్పిరేటరీ బ్రాంకియోల్, ఆల్వియోలార్ డక్ట్స్‌లోకి చేరి అంతమవుతాయి. ఇక్కడ ఆక్సిజన్, కార్బన్‌డయాక్సైడ్ మార్పిడి జరుగుతుంది.**

**ఊపిరితిత్తులు రెండూ గొంతు దిగువ భాగాన ఛాతి కుహరంలో ఒకదాని పక్కన మరొకటి ఉంటాయి. ఈ రెండింటి మధ్య భాగంలో ఉండే ఖాళీస్థలాన్ని మీడియాస్టినమ్ అంటారు.**



**మీడియాస్టినమ్ మధ్య భాగంలో గుండె, దాని నుంచి వచ్చే రక్తనాళాలు ఉంటాయి. ఒక్కొక్క ఊపిరితిత్తిని ఒక్కొక్క పొర ఆవరించి ఉంటుంది. ఊపిరితిత్తికి అతుక్కొని ఉండే పొరను విస్రల్‌ప్లూరా అంటారు. దాని పైభాగంలో ఉండే పొరని పెరైటల్‌ప్లూరా అంటారు. ఈ రెండు పొరల మధ్య ఉండే స్థలాన్ని ప్లూరల కేవిటీ అంటారు. దీనిలో రక్తం నుంచి వచ్చే సీరమ్ సుమారు ఐదు నుంచి పది మిల్లీ లీటర్లు ఉంటుంది. ఈ పొరల మధ్య నీరు, గాలి, ఇన్ఫెక్షన్ చేరితే అనారోగ్యానికి గురవుతాం. ఊపిరితిత్తులు పిరమిడ్‌ల ఆకారంలో ఉంటాయి. చిన్న పిల్లలు ఊదుకునే బెలూన్స్‌లా ఇవి చాలా మెత్తటి అవయవాలు. బ్రౌనిష్ రెడ్ రంగులో ఉంటాయి. కుడివైపు ఉండే ఊపిరితిత్తిలో మూడు, ఎడమవైపు ఉండే ఊపిరితిత్తిలో రెండు లోబ్స్ ఉంటాయి. అయితే కుడివైపు ఊపిరితిత్తిలో మూడు భాగాలున్నా సైజులో మాత్రం చిన్నగా ఉంటుంది. ఎడమ ఊపిరితిత్తి పరిమాణం 55 శాతం ఉంటే కుడి ఊపిరితిత్తి పరిమాణం 45 శాతం ఉంటుంది.**

– డా॥ కె. కళ్యాణి

వరల్డ్ న్యుమోనియా డే

# ఊపిరి సలపని దగ్గు నిర్లక్ష్యం చేయవద్దు






డా॥ ప్రసన్న పూర్ణ
ప్రొఫెసర్ & హెచ్‌వోడి
శ్వాసకోశ వ్యాధుల చికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్

సాధారణంగా ఎవరికైనా దగ్గు, కఫం వస్తుంటే నెమ్ము చేసిందని అంటూ ఉంటాము. ఇలా నెమ్ము చేయడాన్నే వైద్యపరిభాషలో న్యుమోనియా అంటారు. న్యుమోనియా శ్వాసకోశాలకు వచ్చే ఒక ఇన్‌ఫెక్షన్. ఇది శ్వాసకోశ సంబంధిత వ్యాధి.

**● కారణాలు :** న్యుమోనియా వ్యాధి వైరస్, బ్యాక్టీరియా, ఫంగస్, ప్రోటోజోవాల వలన కలుగుతుంది. మనం శ్వాస తీసుకుంటున్నపుడు గాలితోపాటుగా ఈ సూక్ష్మజీవులు మన శరీరంలోకి చేరుతాయి. అయితే శరీరంలోని వ్యాధినిరోధక శక్తిని ఇచ్చే యాంటీబాడీస్, తెల్లరక్తకణాలు వీటిని నిర్వీర్యం చేసి శరీరానికి రక్షణ కలిగిస్తుంటాయి. శరీరంలోకి ప్రవేశించే సూక్ష్మజీవుల సంఖ్య ఎక్కువగా ఉన్నా, వాటి తీవ్రత ఎక్కువగా ఉన్నా, శరీరంలోని వ్యాధి నిరోధక శక్తి వాటిని ఎదుర్కొనలేక పోవచ్చు. కొంత మందిలో సహజంగానే వ్యాధినిరోధకశక్తి తక్కువగా ఉండడం, లేదా కొన్ని రకాల వ్యాధుల వలన ఈ శక్తి నన్నగిల్లడం జరుగుతుంది. ధూమపానం చేసేవారిలో, మద్యం తీసుకునే వారిలో సమతుల్య ఆహారం తీసుకోని వారిలో, మదుమేహం, హెచ్ఐవి, క్యాన్సర్, గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్న వారిలో కూడా వ్యాధినిరోధకశక్తి తక్కువగా ఉంటుంది. వీరందరిలో న్యుమోనియా వచ్చే అవకాశాలు ఇతరులతో పోలిస్తే ఎక్కువగా ఉంటాయనే చెప్పుకోవాలి. సాధారణంగా రెండు సంవత్సరాల లోపు చిన్నపిల్లలలో, 60 సంవత్సరాలు దాటిన వృద్ధులలో న్యుమోనియా రావడానికి పైన పేర్కొన్న అంశాలే కారణమవుతాయి. వీరందరిలో న్యుమోనియా తరచుగా వచ్చే అవకాశాలు ఉన్నప్పటికీ, ఆరోగ్యంగా ఉన్నవారిలో కూడా ఈ వ్యాధి రావొచ్చు. జలుబు చేసిన తరువాత కొందరిలో వ్యాధి నిరోధకశక్తి తగ్గుతుంది. న్యుమోనియా సోకిన తరువాత ఒకటి రెండు వారాలు బాధిస్తుంది. ఆ సమయంలో తీవ్రంగా ఉన్న సూక్ష్మజీవుల తోపాటు, తీవ్రత ఎక్కువగా ఉన్న సూక్ష్మజీవులు కూడా తమ ప్రతాపాన్ని కనబరుస్తాయి. చిన్నపిల్లల్లో రెస్పిరేటరీ సిన్సిషియల్ వైరస్ (ఆర్.ఎస్.వి), పెద్దవారిలో ఇన్‌ఫ్లూయెంజా వైరస్ వలన వచ్చే జలుబు, దగ్గు తరువాత న్యుమోనియా తరచుగా వస్తుంటుంది. సహజంగా ప్రతివారికి ముక్కులోనూ, గొంతూ, నోటిలో ఉండే సూక్ష్మజీవులు ఎలాంటి వ్యాధి కలుగజేయవు. అయినా కొన్ని సందర్భాలలో మాత్రం న్యుమోనియాను కలుగజేస్తాయి.

యాస్పిరేషన్ వలన గొంతులో క్రిమి శ్వాసకోశాలలోకి ప్రవేశిస్తే అది న్యుమోనియాను కలుగజేస్తుంది. మత్తుపదార్థాలు, ఆల్కహాల్ సేవనం వంటి అలవాట్లున్న వారిలో మెదడుకు సంబంధించిన వ్యాధి లేదా దెబ్బలు తగిలిన వారిలో స్పృహ తప్పడం వలన గొంతులో ఉండే పదార్థాలు శ్వాసకోశాల్లోకి చేరుతాయి. ఫలితంగా యాస్పిరేషన్ న్యుమోనియా సోకుతుంది. న్యుమోనియాను




కలిగించే కారణాలను బట్టి దీనిని వైరల్ న్యుమోనియా, బాక్టీరియల్ న్యుమోనియా, ఫంగల్ న్యుమోనియా అని వ్యవహరిస్తారు. వీటిలో సాధారణంగా కనిపించేది, ప్రమాదకరమైనది బాక్టీరియల్ న్యుమోనియా.

**● లక్షణాలు :** చలితో కూడిన జ్వరం, దగ్గు, కఫం, ఛాతిలో నొప్పి సాధారణంగా ఉంటాయి. కొందరిలో దగ్గుతోపాటు రక్తం కూడా పడవచ్చు. కొంతమందిలో కఫం చిక్కగా, కొందరిలో పలుచగా ఉండవచ్చు. కొందరిలో కఫం కొద్దిగా పడితే ఇంకొందరిలో కఫం అరగ్లాసు నుంచి గ్లాసు వరకూ పడవచ్చు. కఫం రంగు ఎరుపుగా, పసుపుగా, ఆకుపచ్చగా కానీ ఉండవచ్చు. కొందరిలో కఫం దుర్వాసనతో కూడి ఉండవచ్చు. వీటిని బట్టి వ్యాధి కారక కారణాలు కనుగొనవచ్చు. వ్యాధి తీవ్రంగా ఉన్నపుడు రక్తం ద్వారా ఇతర అవయవాలకు పాకే అవకాశం ఉంది. దీనిని బాక్టీరిమియా, సెప్టిసీమియా అంటారు. వీటి వలన గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కాలేయం, మెదడు తదితర అవయవాల్లోకి ఇన్‌ఫెక్షన్ పాకే అవకాశం ఉంది.


**● వ్యాధి నిర్ధారణ :** రక్త పరీక్షల్లో తెల్ల రక్త కణాల సంఖ్య, ఇఎస్ఆర్ వంటి వాటి వలన వ్యాధి ఉన్నదీ లేనిదీ తెలుసుకోవచ్చు. అలాగే వ్యాధి తీవ్రతను కూడా తెలుసుకోవచ్చు. కొన్ని సందర్భాలలో వరుసగా చేసే ఈ పరీక్షల్లో వ్యాధి తగ్గుముఖం పట్టిందా ? లేదా ? అనే విషయం కూడా తెలుస్తుంది. బ్లడ్ కల్చర్, కళ్లె పరీక్ష, ఛాతి ఎక్స్‌రే, ఛాతికి సీటీస్కాన్, బ్రాంకోస్కోపి వంటి పరీక్షలలో వ్యాధి కారకాలైన సూక్ష్మజీవులను గుర్తించడమే కాకుండా, వ్యాధి తీవ్రతను కూడా అంచనా వేయగలుగుతాము. కఫంలో కనిపించే క్రిములను గుర్తించి, వాటికి తగిన మందులను ఇవ్వడం అవసరం. దీనికి కల్చర్ అండ్ సెన్సిటివిటీ అనే పరీక్ష తప్పనిసరి. కొన్ని సందర్భాలలో వ్యాధి కారకాలను సరిగ్గా గుర్తించలేకపోయినప్పటికీ, వైద్యుని అనుభవం పైనే సరైన మందులు ఇవ్వవలసి ఉంటుంది.

**● చికిత్స :** ఆరోగ్యవంతుల్లో వచ్చే కమ్యూనిటీ అక్వైర్డ్ న్యుమోనియాకు, ఆసుపత్రుల్లో వచ్చే హెల్త్‌కేర్ అసోసియేటెడ్ న్యుమోనియాకు, హాస్పిటల్ అక్వైర్డ్ న్యుమోనియాకు వాటిని కలిగించే కారకాలకు అనుగుణంగా మందులు ఇవ్వాల్సి ఉంటుంది. వ్యాధి తీవ్రంగా ఉంటే, ఇంజెక్షన్ రూపంలో యాంటిబయాటిక్స్‌ను ఇవ్వవలసి ఉంటుంది. కనీసం 7-10 రోజులపాటు మందులను వాడి వ్యాధిని నియంత్రించాల్సి ఉంటుంది. ఈ సమయంలో ఐవి ఫ్లూయిడ్స్, ఆక్సిజన్ కూడా అవసరమవుతాయి. సరైన సమయంలో వైద్య సహాయం అందకపోతే, పలు దుష్ప్రభావాలు చోటు చేసుకుంటాయి. శ్వాసకోశాల్లోని న్యుమోనియా చీముగా మారడం, ఛాతిలో చీము చేరడం, మెదడు తదితర అవయవాల్లోకి చేరడం జరగవచ్చు. సెప్సిస్ వలన వివిధ అవయవాలు దెబ్బ తినవచ్చు. కొంతమందిలో అక్యూట్ లంగ్ ఇంజ్యూరీ (ఎఎల్ఐ) కూడా వచ్చే ప్రమాదం ఉంది. తొలిదశలోనే వ్యాధిని సరిగ్గా గుర్తించి సరైన వైద్య సలహాలను పాటిస్తే తరువాత జరిగే దుష్పరిణామాలను నివారించవచ్చు.

కొన్నిసార్లు యాంటీబయాటిక్ మందులతో పూర్తిగా తగ్గకుండా న్యుమోనియా ఎక్కువ రోజులు ఇబ్బంది పెడుతుంది. ఇది లంగ్ క్యాన్సర్ లేదా టి.బి. వ్యాధి అయ్యే అవకాశం ఉంది. సీటీస్కాన్, బ్రాంకోస్కోపి పరీక్షల ద్వారా వ్యాధినిర్ధారణ చేసుకోవడం పల్మలనాలజిస్ట్ పర్యవేక్షణలో తొలిదశలోనే వ్యాధిని అదుపు చేయవచ్చు.

# మాంసాహారం మరీ ఎక్కువైతే ప్రమాదమా?





- కొవ్వు కొంతవరకు పర్వాలేదు
- వైట్‌మీట్ మోతాదుకు మించకూడదు
- చేపలు, చికెన్‌లు కొంతవరకు మంచిది
- నడకతో కొవ్వు కరిగించుకోవచ్చు
- అది గుండెకూ ఎంతో మేలు



డా॥ కె. తిలక్ కుమార్ రెడ్డి
ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్
గుండె వ్యాధుల చికిత్స విభాగం
నారాయణ హాస్పిటల్

నా వయస్సు 50 ఏళ్లు. నేను మాంసాహారం ఎక్కువగా తీసుకుంటూ ఉంటాను మంసాహారం లేకుండా దాదాపుగా భోజనంచేయను. కొవ్వులతో కూడిన ఆహారం ఇంత ఎక్కువగా తీసుకోకూడదనీ, దీనివల్ల ఒంట్లో కొలెస్ట్రాల్ పేరుకుంటుందనీ, అది ఈ వయసులో గుండె జబ్బులకు దారితీస్తుందని అంటున్నారు. నాకు తగిన సలహా ఇవ్వగలరు.

కొలెస్ట్రాల్ అనే కొవ్వులలో రెండు రకాలు ఉంటాయి. మొదటిది ఒంటికి మేలు చేసే కొవ్వులు. వీటిని హైడెన్సిటీ లైపో ప్రొటీన్ (హెచ్‌డీఎల్) అంటారు. ఇవి గుడ్డు తెల్లసొనలో ఉంటాయి. శరీరానికి హానికరమైన కొవ్వులను ఎల్‌డీఎల్ (లోడెన్సిటీ లైపో ప్రొటీన్స్) అంటారు. చెడు కొలెస్ట్రాల్ వంటి కొవ్వులు గుండెజబ్బులకు ఒక రిస్క్‌ప్యాక్టర్. చెడు కొలెస్ట్రాల్ పాళ్లు ఎక్కువగా ఉండే ఆహారం తినే వారిలో, ఫాస్ట్‌ఫుడ్ తీసుకునే వారిలో గుండెజబ్బుల రిస్క్ ఎక్కువగా ఉంటుంది. అయితే రక్తంలో ఈ రెండు రకాల కొవ్వులు కలుపుకొని 200 లోపు ఉండాలి. ఎల్‌డీఎల్ 100 లోపు, హెచ్‌డీఎల్ 40 పైన ఉండాలి. అలాగే ట్రైగ్లిజరైడ్స్ అనే మరో రకం కొవ్వులు కూడా గుండెకు హాని చేస్తాయి. ఇవి 150 లోపు ఉండాలి. కొలెస్ట్రాల్ మన శరీరంలోకి రెండు రకాలుగా చేరుతుంది. ఒకటి ఆహారం ద్వారా, మరొకటి లివర్ పనితీరు వలన. శిశువు పుట్టినపుడు 70 మి.గ్రా కొలెస్ట్రాల్ ఉంటుంది. మెదడు నరాల వ్యవస్థ కోసం శిశువు రెండేళ్లపాటు ఎదగాడానికి ఈ కొలెస్ట్రాల్ కొవ్వులు ఉపయోగపడుతాయి. ఆ తార్వాత దీని అవసరం అంతగా ఉండదు. అయితే జన్యుతత్వాన్ని బట్టి ఈ కొవ్వులు (మంచి, చెడు ఈ రెండు రకాల కొలెస్ట్రాల్స్) ఉత్పత్తి అవుతూనే ఉంటాయి. వేపుళ్లు, బేకరీ పదార్థాలు, కృత్రిమ నెయ్యి వంటి పదార్థాలను ఎక్కువగా తినేవాళ్లలో ఈ కొవ్వు పేరుకుంటూ ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి అంత మంచిది కాదు. ఇక రక్తంలో కొలెస్ట్రాల్ పాళ్లు ఎక్కువగా ఉన్నవారికి డాక్టర్లు వాటిని అదుపు చేసే మందులు ఇస్తుంటారు. ఈ తరహా మందులు వాడుతున్న వారు వాటిని మధ్యలోనే ఆపకూడదు. మీరు మాంసాహారం పూర్తిగా మానేయలేకపోతే కొవ్వులు తక్కువగా ఉండే చేపలు,చికెన్ వంటి వైట్ మీట్ తీసుకోండి. వీటిలోనూ చికెన్ కంటే చేపలు చాలా మంచిది. కాబట్టి మాంసాహారం తీసుకోవాలనిపిస్తే చేపలు తినడం మేలు. అది కూడా ఉడికించినవే . వేపుడు వద్దు.

2వ పేజీ తరువాయి

## చిన్నపిల్లల్లో చెవి సంబంధిత వ్యాధుల - అవగాహన

క్రానిక్ కాటరల్ ఇన్‌ఫ్లమేషన్‌లో చెవుడు వస్తుంది. స్థానికంగా నొప్పి ఉండదు. చెవిలో చీము ఉండదు. జలుబు చేసినపుడు, వాతావరణం చల్లగా ఉన్నపుడు చెవిలో వినికిడి తగ్గుతుంది. చెవిలో శబ్దాలు వస్తాయి. గుటక వేస్తే చెవిలో శబ్దం వస్తుంది. మాట్లాడుతూ ఉంటే ప్రతిధ్వని వినిపిస్తుంది. కొన్నిసార్లు చెవిలోపల దురదగా ఉంటుంది. కొంతమందిలో చెవిలో నీరు ఎండిపోయినట్లుగా ఉంటుంది. ఇటువంటి కేసులు చికిత్సకు తొందరగా స్పందించవు. కుటుంబంలో పెద్దవారికి ఇటువంటి సమస్య ఉంటే, వారికి కూడా కొంతకాలం తరువాత పూర్తిగా చెవుడు వస్తుంది. ఈ రోగుల చెవులను ద్రవరూపంలోని మందులతో శుభ్రం చేయకూడదు. కొన్నిసార్లు అది ఉపయోగం కంటే నష్టమే ఎక్కువగా కలుగజేస్తుంది.

అక్యూట్ కాటరల్ ఇన్‌ఫ్లమేషన్‌లో చెవిపోటు ముఖ్యమైన వ్యాధి లక్షణం కనుక నొప్పిని తగ్గించే మందులను వాటి రోగ లక్షణాలను అనుసరించి ఉపయోగించవచ్చు. క్రానిక్ కాటరల్ ఇన్‌ఫ్లమేషన్‌లో కాన్‌స్టిట్యూషనల్ మందులను వాడితే చెవిటితనాన్ని తగ్గించవచ్చు.

అక్యూట్ సప్పురేటివ్ ఒటైటిస్‌లో చెవిలో చీమును శుభ్రం చేసి దూదిపెట్టాలి.

ఏది ఏమైనా వైద్యులను సంప్రదించి వారి సూచనలు, చికిత్సలను తీసుకోవడం ఎంతో ముఖ్యం.

ప్రశ్న - సమాధానం

# పళ్లవరుస ఇక పక్కాగా...!



**ప్ర : ఆర్థోడాంటిక్ చికిత్స ఎందుకు అవసరమవుతుంది ?**

జ : చాలా మందిలో దొంతర పళ్లు ఉంటాయి. పళ్లు రంగు మారి ఉంటాయి. ఆర్థోడాంటిక్ చికిత్సా విధానం ద్వారా పళ్లను సరిచేసి మంచిగా తయారుచేయడానికి అవకాశం ఉంటుంది. ఇవి కేవలం అందుకోసమే కాకుండా, పంటి సామర్థ్యాన్ని పెంచి, నమలడానికి, శుభ్రం చేసుకోవడం సులువుగా ఉంటుంది. కొంతమందిలో ముందు పళ్ల వరసలో జిగురుగా ఉండి వరుస క్రమం తప్పి చూడటానికి అందవిహీనంగా ఉంటుంది. సాధారణంగా ఈ పళ్లు అప్పటికే పాడయి ఉంటాయి. అయితే ఆర్థోడాంటిక్ విధానం ద్వారా వీటిని సరిచేసి బాగు చేయవచ్చు. మరికొందరిలో క్రింద దవడ, పై దవడ సరిగా కలవక కొరికినప్పుడు ఒత్తిడి అనిపించవచ్చు. పళ్ళవరుస అందరికి ఒకేవిధంగా ఉండవు. దీనిని కూడా ఆర్థోడాంటిక్ చికిత్స ద్వారా సరిచేయవచ్చు. అలా వదిలేస్తే దవడ ఎముకలకు ఒత్తిడి ఎక్కువై వాటికి సంబంధించిన సమస్యలతోపాటు కొంత మందిలో తలనొప్పి వచ్చే ప్రమాదం ఉంది. ఆర్థోడాంటిక్ చికిత్సా విధానం ద్వారా అన్ని పళ్లు ఒకే రకమైన వత్తిడితో కొరికేటట్లు చేయవచ్చు.

**ప్ర : ఈ ఆర్థోడాంటిక్ చికిత్స ఏ వయస్సులో చేయించుకోవాలి ?**

జ : సాధారణంగా ఈ చికిత్స చిన్నపిల్లలుగా ఉన్నపుడు చేయించుకోవడం మంచిది. అయితే పెద్ద వయస్సులోను చేయించుకోవచ్చు. కానీ ఎక్కువసార్లు అవసరమవుతుంది. చిన్నపిల్లల విషయంలో పూర్తిగా పళ్లు వచ్చిన తరువాత ఈ చికిత్స చేయించుకోవాలి.

**ప్ర : ఈ చికిత్స ఎవరితో చేయించుకోవాలి ?**

జ : ఆర్థోడాంటిస్ట్ అనే ప్రత్యేక నిపుణత, అర్హత కలిగిన వైద్యుడు ఈ చికిత్స చేయాలి.

**ప్ర : చికిత్సా విధానం ఎలా ఉంటుంది ?**

జ : దీనిలో ముఖ్యంగా అన్ని రకాల పరీక్షలు పూర్తిగా నిర్వహించాలి. అవసరమైన ఎక్స్‌రేలు, మరియు పళ్ల నమూనాలు తీసుకుని పూర్తిస్థాయిలో పళ్లను పరీక్షలు చేయాలి. చికిత్స ప్రారంభానికి ముందు ఏ మేరకు ఫలితాలు వస్తాయో ఆర్థోడాంటిస్ట్ చర్చల ద్వారా తెలుసుకుంటారు.

**ప్ర : ఫంక్షనల్ అప్లయన్సెస్ అంటే ఏమిటి ?**

జ : దవడ ఎముక పెరుగుదలలో అవసరమైన మార్పులు ఆర్థోడాంటిక్ వస్తువులను ఉపయోగించి కొన్నిసార్లు చేస్తారు. ఇలా వాడుకునే వస్తువుల దవడ ఎముక శక్తిని పెంచడంతోపాటు కొన్ని రకాల సమస్యలను తగ్గించడానికి సహాయపడతాయి.

**ప్ర : ఫిక్స్‌డ్ అప్లయన్స్ అంటే ఏమిటి ?**

జ : తీసివేయడానికి అనువుగా ఉండే ఒక ప్లేటు సహాయంతో పళ్లను అతి చక్కగా అమర్చడానికి చికిత్స చేస్తారు. కొన్ని సందర్భాలలో స్థిరంగా ఉండే అప్లయన్స్ వాడవలసి ఉంటుంది. దీనిలో (బ్రాకెట్స్) బాండ్స్ అని పిలువబడేవి తాత్కాలికంగా నోటిని పట్టుకునేట్లు చేస్తాయి. తేలికైన వైరు (బ్రాకెట్స్) కు కలపడం ద్వారా పళ్లు కదిలేటట్లు చేస్తారు. ఈ విధానంలో అప్లయన్స్‌ను తీసివేయడానికి అవకాశం ఉండదు. కావున దీనిని స్థిర అప్లయన్స్ అంటారు.

**ప్ర : బ్రాకెట్స్ దేనితో తయారు చేస్తారు ?**

జ : స్థిర బెసెస్ అన్ని లోహాలు ఉపయోగించి చేయరు. ముఖ్యంగా పెద్దవారికి ఉపయోగించే వాటిని ప్లాస్టిక్ మరియు సిరామిక్ వాడతారు. ఎన్‌హెచ్‌ఎస్‌తో సాధారణంగా ఈ రకమైన బెసెస్ లభించవు.



**డా॥ మండవ ప్రసాద్**
ప్రొఫెసర్ & హెచ్‌వోడి
ఆర్థోడాంటిక్స్ విభాగం
నారాయణ హాస్పిటల్

**ప్ర : ఇవి ఏవిధంగా పనిచేస్తాయి ?**

జ : వైర్లు, స్ప్రింగులు ఒకదానికొకటి కలపడానికి నమిలేటప్పుడు డెంట్యూర్స్ ద్వారా పక్కపళ్లకి వత్తిడి తగ్గిస్తారు. కొన్ని సందర్భాలలో ఇంప్లాంట్‌తో కలపడం చేస్తారు. ఈ విధానం పైకి కనిపించదు.

**ప్ర : ఖచ్చితమైన అమరిక అంటే ఏమిటి ?**

జ : ప్రతి వ్యక్తికి అవసరమయ్యే విధంగా లోహ సంబంధ డెంట్యూర్స్ లాంటి కట్టుబడికి ఖచ్చితమైన అమరిక అంటారు. ఇవి రెండు రకాలుగా ఉంటాయి. అయితే రెండూ ఒకే విధంగా పనిచేస్తాయి.

**ప్ర : ఇవి ఏ రకంగా పనిచేస్తాయి. ?**

జ : చిన్న వైర్లు ఆధారంగా ఇవి పనిచేస్తాయి. ఆహారాన్ని నమిలేటప్పుడు ఏ విధమైన ఇబ్బందిని కలిగించకుండా, పక్క దంతాలకు నొప్పిని తగ్గించి, డెంట్యూర్స్ కొద్దిగా కదిలేటట్లు అమరి ఉంటాయి. కొన్ని సందర్భాలలో ఇంప్లాంట్‌తో సముచ్ఛయంగా ఈ అమరికను ఉంచుతారు. ఇవి పైకి కనిపిస్తూ ఉంటాయి. కనుక సాంప్రదాయ లోహ కట్టుకుంటే ఉపయోగకరంగా ఉంటాయి.

**ప్ర : ఏ అమరిక నాకు చక్కగా పనిచేస్తుంది ?**

జ : మీ అవసరానికి తగినట్లుగా మీకు ఏ అమరిక అన్ని రకాల చక్కగా అనువుగా ఉంటుందో మీ దంత వైద్యులు మీతో చర్చించి చెబుతారు. నమిలేటప్పుడు అన్ని పళ్ల వత్తిడి ఒకే విధంగా ఉండేటట్లుగా చేయడాన్ని డాక్టర్ పరిగణలోకి తీసుకుంటారు.

**ప్ర : బ్రెసెస్ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ?**

జ : చక్కెర కలిగిన ఆహారపదార్థాలు పానీయాలు అవసరమైనంతవరకు తగ్గించడం చేయాలి. చిరుతిండ్లు, శీతలపానీయాలు మానివేయాలి. జిగురుగా, గట్టిగా ఉండే ఆహారపదార్థాలు, సున్నితంగా ఉన్న ఆర్థోడాంటిక్ వస్తువులను పాడుచేస్తాయి. అవసరమనుకుంటే రోజుకు రెండుసార్లు మౌత్‌వాష్ చేయవచ్చు.

# నవజాత శిశువుల ఆరోగ్యం కోసం...

ప్రపంచ ప్రీమెచ్యూరిటీ 'డే' ప్రత్యేకం



## నారాయణ హాస్పిటల్‌లో పురిటి పిల్లలకు అందించే ప్రత్యేక వైద్య సేవలు

నారాయణ మెడికల్ కాలేజి హాస్పిటల్ లోని ఐసియూ (ఎన్.ఐ.సి.యూ) విభాగం అత్యంత ఆధునిక పరికరములతో కూడిన 40 పడకల పురిటి పిల్లల ప్రత్యేక విభాగం. నెల్లూరు, ప్రకాశం, కడప, చిత్తూరు జిల్లాల్లో కెల్లా మొట్టమొదటిది. ఇందులో పురిటి పిల్లలకు సంబంధించిన ఇంక్యూబేటర్స్, అడ్వాన్స్‌డ్ వెంటిలేటర్స్, ఫోటోథెరపి మరియు సి-పాప్ పరికరములు అందుబాటులో ఉన్నాయి. పురిటి పిల్లలకు సంబంధించిన ఈ విభాగంలో సేవలు అందించేందుకు నియోనటాలజిలో డి.ఎమ్ పూర్తి చేసిన ప్రథములు (ఆంధ్రప్రదేశ్) వైద్యనిపుణులు **డా॥ గోకుల్ కృష్ణన్ ఎం.డి. డి.ఎం (ఐ.సి.హెచ్. చెన్నై)** వైద్య సేవలందిస్తారు. వీరి ఆధ్వర్యంలో పోస్ట్‌గ్రాడ్యుయేట్స్‌తో పాటు ఇతర సిబ్బంది 24×7 సేవలు అందిస్తున్నారు.



**పురిటి పిల్లలు అనగా పుట్టిన నెలలోపు పిల్లలు వీరికి వచ్చే సమస్యలకు ఇక్కడి ఎన్.ఐ.సి.యూలో లభించు ప్రత్యేక సేవలు :**

- 34 వారముల కంటే ముందే పుట్టిన పిల్లలకు
- 1800 గ్రాముల కంటే తక్కువ బరువుతో పుట్టిన పిల్లలకు
- ఉమ్మనీరు త్రాగిన పిల్లలు
- పుట్టిన వెంటనే శ్వాస తీసుకోని పిల్లలు, కదలికలేని పిల్లలు, Apgar Score < 4 ఉన్న పిల్లలు
- పుట్టిన వెంటనే శ్వాస వేగంగా తీసుకుంటూ, ఎగ శ్వాస వస్తున్న పిల్లలు
- చర్మం రంగు నీలంగా లేదా పాలిపోయినట్లున్న పిల్లలు
- మొదటి 48-72 గంటల్లోపు జ్వరం వచ్చిన పిల్లలు
- పాలు తీసుకున్న ప్రతిసారీ మొత్తం వాంతి చేసుకుంటున్న పిల్లలు
- కడుపు బాగా ఉబ్బి ఉన్న పిల్లలు
- ఫిట్స్ వచ్చిన పిల్లలు

ఇప్పటికే ఈ ఎన్.ఐ.సి.యూ నందు చాలా మంది బరువు తక్కువ 1000 గ్రా॥ లోపు పిల్లలు సేవలు పొంది బరువు పెరిగి ఆరోగ్యంగా డిశ్చార్జి అయినారు.

ఇప్పటిదాకా ఇలాంటి సమస్యలు ఉన్న పిల్లలు ఈ చుట్టు పక్కల ప్రాంతాల నుంచి చెన్నైలోని వివిధ ప్రైవేటు హాస్పిటల్స్‌కు వెళ్లి అక్కడ ఎంతో ఖర్చు పెట్టి వైద్యం చేయించుకునే వారు. కానీ ఎక్కువ సందర్భాల్లో చెన్నై వెళ్లేందుకు ఎక్కువ సమయం తీసుకోవడంతో చివరి దశలో అక్కడికి చేరుకుని సరైన చికిత్స లభించక ఇబ్బంది పడుచున్నారు. కానీ ప్రస్తుతం మనకు ఎంతో చేరువలో ఉన్న నారాయణ హాస్పిటల్ నందు పురిటి పిల్లలకు సంబంధించి ఎటువంటి క్లిష్టమైన సమస్య ఉన్నా చికిత్స అందించేందుకు అత్యాధునిక వైద్య పరికరాలకు తోడు నిష్ణాతులైన వైద్య బృందం అందుబాటులో ఉంది. నారాయణ మాతృ సేవా పథకం ద్వారా హాస్పిటల్‌లో చేరి కాన్పు చేయించుకున్న వారికి ఉచితంగా సేవలు అందిస్తున్నారు, అలాగే డా॥ వైఎస్సాఆర్ ఆరోగ్యశ్రీ పథకం మరియు అన్ని రకాల ఇన్సూరెన్స్ సదుపాయాల సౌకర్యం కూడా కలదు.



**డా॥ గోకుల్ కృష్ణణ్**
ప్రొఫెసర్
నియోనెటాలజిస్ట్
చిన్నపిల్లల చికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్

## NARAYANA
SPECIALITY HOSPITAL
CHINTHAREDDYPALEM, NELLORE

ప్రముఖ ఎండోస్కోపిక్ న్యూరోసర్జన్
**డా॥ జి. విద్యాసాగర్ గారి**
సేవలు ఇక నుండి 'నారాయణ' లో

Key hole Spine & Brain Surgeon

Endoscopic Surgeon in Nellore

15 Years of Clinical Excellence



డా॥ జి. విద్యాసాగర్
M.S., M.Ch.
ఎండోస్కోపిక్ న్యూరోసర్జన్

వివరములకు / అపాయింట్‌మెంట్ కొరకు
**9640100555 / 7331170063**



## నారాయణ
స్పెషాలిటీ హాస్పిటల్
చింతారెడ్డిపాలెం, నెల్లూరు

## CASHLESS TREATMENT !
All Leading Insurances, TPA's & Govt. Schemes

- Vidal Health Care TPA Pvt. Ltd.
- Bajaj Allianz General Insurance Co.Ltd.
- ICICI Lombard Insurance Company Ltd.
- Dedicated Healthcare Series (India) Pvt. Ltd.
- E-Meditek Solutions Limited
- East West Assist Pvt. Ltd.
- Family Health Plan Ltd. (FHPL)
- Genins India TPA Ltd.
- Star Health Insurance
- Heritage Health Services Pvt. Ltd.
- HDFC ergo General Insurance
- MD India Healthcare Services (TPA) Pvt. Ltd.
- Med Save Healthcare TPA Ltd.
- Medicare TPA Services(I) Pvt.
- Medi Assist India Pvt. Ltd. (TPA)
- Good Health Plan Ltd. (GHPL)
- Reliance General Insurance
- Safeway TPA Services Pvt. Ltd.
- United Health Care Parekh
- Vipul Medcorp TPA Pvt. Ltd.
- ICICI Prudential
- Appollo Munich (Part of HDFC ERGO)
- IFFCO Tokio General Insurance
- Universal Sompo General Insurance
- MAX Bupa
- Chola MS General Insurance (Cholamandalam)
- Paramount (TPA)
- Cigna TTK Health Insurance
- Raksha Health Insurance (TPA)
- Health Insurance (TPA)
- TATA AIG General Insurance

APSPDCL
AP GENCO
AROGYA BHADRATHA
APS RTC
Dr. YSR AROGYASRI
AROGYA RAKSHA
EHS
KPCL
DBCS
SHAR

For More Details: **Ph : 7331170067, 7331170046.**

NAAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్

ప్రఖ్యాతి గాంచిన ఇన్సూరెన్స్ కంపెనీలచే క్యాష్‌లెస్ సదుపాయం

## నారాయణ
స్పెషాలిటీ హాస్పిటల్
చింతారెడ్డిపాలెం, నెల్లూరు.
Ph : 0861- 2317963, 64, 2324111



ఆధునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు మరియు ఇతర పారామెడికల్ సిబ్బంది సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి...
నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

### హాస్పిటల్‌లోని విభాగాలు

**సూపర్ స్పెషాలిటీలు**

- గుండె సంబంధిత వ్యాధుల విభాగం
- గుండె శస్త్రచికిత్సల విభాగం
- మెదడు నరాల చికిత్సల విభాగం
- మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సల విభాగం
- కిడ్నీ వ్యాధుల విభాగం
- మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్సల విభాగం
- ఎండో క్రైనాలజి విభాగం
- ఉదరకోశ వ్యాధుల విభాగం
- ఉదరకోశ శస్త్రచికిత్సల విభాగం
- ప్లాస్టిక్ సర్జరి విభాగం
- నియోనెటాలజి విభాగం

**స్పెషాలిటీలు**

- జనరల్ మెడిసిన్ విభాగం
- జనరల్ సర్జరీ విభాగం
- కీళ్ళు, ఎముకల విభాగం
- యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ కేసుల విభాగం
- కాన్పులు మరియు గర్భకోశవ్యాధుల విభాగం
- చిన్నపిల్లల వ్యాధుల విభాగం
- కంటి వ్యాధుల విభాగం
- శ్వాసకోశవ్యాధుల విభాగం
- చెవి, ముక్కు, గొంతు వ్యాధుల విభాగం
- చర్మవ్యాధుల విభాగం
- మానసిక వ్యాధుల విభాగం
- దంత వ్యాధుల విభాగం
- రేడియాలజి విభాగం
- అనస్థీషియా విభాగం



పడకలు : 1,668
ప్రత్యేక విభాగాలు : 25
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200
ఆపరేషన్ థియేటర్లు : 25
బ్లడ్ బ్యాంకు (NABB గుర్తింపు పొందిన), 24 గంటల ఎమర్జెన్సీ, ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు